## ఆదర్శ పాఠశాల యందు స్కౌట్ మరియు గైడ్స్ యూనిట్ ప్రారంభం

అమరాపురం ఏప్రిల్ 22 ప్రభాతవార్త



స్కౌట్ మరియు గైడ్స్ యూనిట్ దృశ్యం

మండలంలోరి ఆదర్శ పాఠశాలలో మంగళవారం భారత్ స్కౌట్స్ మరియు గైడ్స్ యూనిట్ను పాఠశాల ప్రిన్సిపల్ జి. ఓబుళపతి ప్రారంభించారు. 16 మంది గైడ్స్ మరియు 16 మంది స్కౌట్స్ తో ఈ యూనిట్ ప్రారంభించబడినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. వీరికి పాఠశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో స్కౌట్ యూనిఫారంను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సమాజంలో మంచి విలువలు కలిగిన పౌరులుగా ఎదగాలని విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగించారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్న నానుడికి దీటుగా దేశ భద్రతను మరియు సమాజంలోని చెడు రుగ్మతలను పోగొట్టడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో పడుతాయన్నారు. ఈకార్యక్రమానికి స్కౌట్స్ మాస్టర్ డాక్టర్ మహమ్మద్ అలీ, గైడ్స్ కెప్టెన్ శ్రీమతి కే సల్మా బేగం ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. అనంతరం ప్రపంచ ధరిత్రి దినోత్సవం కార్యక్రమాన్ని కళాశాల ఆవరణంలో నిర్వహించారు. సందర్భంగా విద్యార్థులకు పరిసరాల సంరక్షణ మరియు భూమిని ప్లాస్టిక్ వంటి వ్యర్థ పదార్థాల నుండి ఎలా సంరక్షించుకోలేని అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ గైడ్స్ మాస్టర్ మరియు కెప్టెన్లతో పాటు కళాశాల అధ్యాపక బృందం రామసుబ్బయ్య, ఎం.కె మోహన్ కృష్ణ, జల్లీ వేణుగోపాల్, సంజన్న తదితరులు పాల్గొన్నారు.

## ఒకేషనల్ విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ

అమరాపురం ఏప్రిల్ 22 ప్రభాతవార్త


సర్టిఫికెట్లు పంపిణీ దృశ్యం

అమరాపురం ఆదర్శ పాఠశాల యందు పదవ తరగతి విద్యార్థులకు ఇంటర్నషిప్ సర్టిఫికెట్లను ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఓబుళపతి ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు దసరా మరియు సంక్రాంతి సెలవులలో ఒకేషనల్ ఇంటర్నషిప్ కోర్సు చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రధానం చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో నైపుణ్యం పొందిన విద్యార్థులు భవిష్యత్తులో ఈ సర్టిఫికెట్లను ఒక పునాదిగా ఉపయోగించుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు జల్లి వేణుగోపాల్ మరియు ఒకేషనల్ ఇన్స్ట్రక్టర్ ఎం మంజునాథ్ పాల్గొన్నారు.

## బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

అగళి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త


సన్మానం చేస్తున్న హెచ్ఎం వరదరాజులు సిబ్బంది

అగళి ఉన్నత పాఠశాలలో సోషియల్ టీచర్గా, తెలుగు టీచర్గా పని చేసి బదిలీపై వెళ్లిన పెద్దన్న, నిర్మలమ్మ టీచర్లను హెచ్ఎం వరదరాజులు, ఉపాధ్యాయులు ఉమేష్, షబ్బీర్, నాగేంద్ర బాబు, జీలాన్, నాగార్జున, సుహాసిని, పవన్కుమార్, భరత్, రాజశేఖర్, రాజా, రత్నమ్మ తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు.

## బ్యూటీ అండ్ వెల్నెస్ కార్యక్రమంలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్ల పంపిణీ

అగళి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త


సర్టిఫికెట్ల పంపిణీ చేస్తున్న ఎంఈఓ చంద్రశేఖర్నాయుడు

అగళి ఆదర్శ పాఠశాలలో ఒకేషనల్ కోర్సులో బ్యూటీ అండ్ వెల్నెస్ ఇంర్న్షిప్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేయడం జరిగింది. ఇర్న్షిప్ పూర్తి చేసుకున్న 10వ తరగతి, 11, 12 విద్యార్థులకు ఎంఈఓ చంద్రశేఖర్నాయుడు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ జాఫర్ చేతులు మీదుగా సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్యూటీ అండ్ వెల్నెస్ ఒకేషనల్ ఉపాధ్యాయులు నాగరత్నమ్మ, చంద్రబాబు, పిడి నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ముష్టూరులో కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు

బత్తలపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త


ఆలయంలో ప్రతిష్టించనున్న నూతన విగ్రహాలు

మండలంలోని ఈదుల ముష్టూరులో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో సీతారామ లక్ష్మణ, హనుమ, వినాయక. గరుడ సమేత మూల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు రెండవ రోజు మంగళవారం కొనసాగించారు. మంగళవారం వేదపండితులు చంద్రశేఖర్శర్మ ఆధ్వర్యంలో వారి బృందంచే ప్రాతఃకాల పూజ, జపములు, పారాయణములు, నవగ్రహ హోమం, దీక్షా హోమం, శ్రీసీతారామస్వామి మూలమంత్ర హోమం, చండీ హోమం, వాస్తు హోమం, గరుడ హోమం. ధ్వజ హోమం, విష్ణు హోమం, లలిత హోమం, మంత్ర పుష్పం, సాయంత్రం ప్రదోషకాల పూజ, జపములు, పారాయణములు, క్షీరతర్పణము. రుద్ర స్వాహాకార హోమం. మహాస్నపనము. వస్త్రాదివాసం, దాన్యాధివాసం, శయ్యాధివాసం, పుష్పాధివాసం, మంత్ర పుష్పం, మహా మంగళహారతి అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు.

## ఘనంగా పౌష్టికాహార పక్షోత్సవాలు

కంబదూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త


అవగాహన కల్పిస్తున్న సూపర్వైజర్ పద్మ

మండల పరిధిలోని కదిరిదేవరపల్లి అంగన్వాడి కేంద్రం నందు మంగళవారం సూపర్వైజర్ పద్మజ ఆధ్వర్యంలో పౌష్టికాహార పక్షోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి బిడ్డ ఆరోగ్యం గా ఉండాలంటే పౌష్టికాహారం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ,గర్భిణీ స్త్రీలు ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జూలకుంట లో మాజీమంత్రి ఉషశ్రీ చరణ్కు జననిరాజనం

గ్రామ ప్రజలను ఆప్యాయంగా పలకరించిన మాజీ మంత్రి

అడుగడుగునా సమస్యల వెల్లువ

సోమందేపల్లి ఏప్రిల్ 22 ప్రభాతవార్త


మహిళతో సమస్యలను అడిగి తెలుసుకుంటున్న మాజీ మంత్రి

మంగళవారం జూలకుంట గ్రామం పులకరించింది. సత్య సాయి జిల్లా వైసీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ పర్యటన ఆద్యంతము మహిళల నిరాజనాలు, డప్పుల మోతలు, గ్రామ ప్రజల జయ జయ జయ ద్వానాల నడుమ గ్రామం మొత్తం పులకరించి పోయింది. వైసిపి మండల కన్వీనర్ గజేంద్ర అన్ని తానై వ్యవహరించగా, జూలకుంట సర్పంచ్ సోమశేఖర్, మాజీ సర్పంచ్ రవీంద్రా రెడ్డి, రఘునాథరెడ్డిలు మాజీ మంత్రి కి పుష్ప గుచ్చాలు అందించి, జన నిరాజనాల మధ్య ఘన స్వాగతం పలికారు. జూలకుంట గ్రామంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ ఆంజనేయ స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామం మొత్తం గడపగడపకు తిరిగారు. గ్రామంలో తిష్టి వేసిన సమస్యలపై ఆరా తీశారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి గడపకు, ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా అందజేసిన సంక్షేమ పథకాలు కులం కుశంగా వివరించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం చీకటి ప్రభుత్వంగా మారి, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా, ఏదో ఒక సాకులు చెప్పుతూ, ప్రజలను మభ్యపెడుతున్నారని, ప్రతి గ్రామంలో ఈ కూటమి నాయకులు భీభత్సకరమైన దౌర్జన్యాలు, దాడులు నిర్వహిస్తున్నారని, అమాయకమైన ప్రజలపై అక్రమ కేసులు బనాయించే విధంగా అన్యాయం చేశారని, ఇలాంటి దొంగ హామీలు ఇచ్చే చంద్రబాబు లాంటి వాళ్లని నమ్మి మోసపోకండి అని ప్రతి ఒక్కరికి వివరించారు. తదనానంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం అభివృద్ధిలో ప్రజలను భాగస్వాములు చేయాలని, ఆ దిశలో అందరికీ సమన్యాయం చేయాలని సూచించారు. గ్రామాల్లో భయానక వాతావరణం ఏర్పడకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఏడాదిలోపే గ్రామాలలో ప్రజలు వైసీపీ పై చూపిస్తున్న ఆదరణ భవిష్యత్తులో మార్పులకు శ్రీకారం చుడుతుందన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి డిసి అశోక్, కన్వీనర్ గజేంద్ర, గోవిందమ్మ గారి శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ వెంకట్ నారాయణ రెడ్డి, పలువురునాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.


వృద్ధురాలతో ఉషశ్రీ మాట్లాడుతున్న దృశ్యం

## సకాలంలో పంట రుణాలు రెన్యూవల్ చేసుకోండి

బత్తలపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త


విలేకర్లతో మాట్లాడుతున్న బ్యాంకు మేనేజర్ సుభాష్

బత్తలపల్లి స్టేట్ బ్యాంకులో పంట రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో వడ్డీలు. చెల్లించి రెన్యూవల్ చేసుకోవాలని బత్తలపల్లి శాఖ బ్యాంకు మేనేజర్ సుభాష్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గడువులోగా రైతులు పంట రుణాలు రెన్యూవల్ చేసుకుంటే వడ్డీలేని రుణం, బీమాకు అర్హులవుతారన్నారు. జూన్ 30 వరకు ఆయా గ్రామాల రైతులు రుణాలు రెన్యూవల్ చేసుకోవాలన్నారు. గత ఏడాది పంట రుణం తీసుకున్న గడువులోగానే రెన్యూవల్ చేసుకోవాలన్నారు. అంటే గత ఏడాది తీసుకున్న తేదీకి ఒక్క రోజు ముందుగానే రెన్యూవల్ చేసుకోవాలన్నారు. తద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వడ్డీకి అర్హులవుతారన్నారు. కావున ఆయా గ్రామాల రైతులు పట్టాదారు పాసుపుస్తకం. వన్ బి, బ్యాంకు పాసుపుస్తకం జిరాక్స్ కాఫీలతో పాటు జామీనుదారునితో బ్యాంకులో సంప్రదిస్తే రుణాలు రెన్యూవల్ చేస్తామన్నారు. కావున ఆయా గ్రామాల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ కోరారు.

## బీపీఎం పై చర్యలు తీసుకోండి

పోలీస్ కేసు నమోదైన స్పందించని అధికారులు

బాధితుడు బాబ్ జాన్ ఆవేదన

పెనుకొండ ఏప్రిల్ 22 ప్రభాతవార్త


ఐపీఓపై చర్యలు తీసుకోవాలంటూ వినయ్ కుమార్కు వినతి పత్రం అందజేస్తున్న బాబ్ జాన్

నాపై దాడికి పాల్పడిన ముదిగుబ్బ మండలం రాచావారి పల్లికి చెందిన బిపిఎం షేక్ అబ్దుల్లా పై చర్యలు తీసుకోవాలని బాధితుడు బాబ్ జాన్ ఐపీఓ వినయ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. మంగళవారం పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ లో ఐపిఓ వినయ్ కుమార్ ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. అదేవిధంగా సూపరిండెంట్ ఆఫ్ పోస్టల్స్ హిందూపురం వారికి కూడా వినతి పత్రం పంపారు. బాధితుడు వినతి పత్రంలో పేర్కొన్న మేరకు పూర్వపరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 13వ తేదీన మండల కేంద్రమైన ముదిగుబ్బలో బాధితుడు బాబ్ జాన్ పై బిపిఎం అబ్దుల్లా తో సహా మరో ముగ్గురు కలిసి ఇంటి పై దాడి చేసి తనను తన భార్యను దుర్భాసలాడుతూ దాడి చేశారన్నారు ఈ మేరకు బాబ్ జాన్ మనస్థాపానికి గురై ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు . దీనితో అప్పటిలో ఏ వన్ ముద్దాయిగా అబ్దుల్లాపై ముదిగుబ్బ పోలీసులు కేసు నమోదు చేశారు అయినప్పటికీ పోస్టల్ ఉన్నతాధికారులు అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తంచేశారు. దీనితో అబ్దుల్లా తిరిగి తనను బెదిరింపులకు గురి చేస్తున్నాడని తెలిపారు ఇప్పటికైనా పోస్టల్ ఉన్నతాధికారులు అబ్దుల్లాపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలి

గుత్తి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

ప్రజల సౌకర్యార్థం చేపట్టిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ కమీషనర్ జబ్బార్మియా ఆదేశించారు. మంగళవారం ఆయన 9వ వార్డు జంగాల కాలనీలో నిర్మిస్తున్న అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణాలను పరిశీలించారు. ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు తగు చర్య తీసుకోవాలని సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఇ హేమచంద్ర, తదితరులు పాల్గొన్నారు.


కమీషనర్ పరిశీలిస్తున్న దృశ్యం

## నిన్న త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరాలో అంతరాయం..నేడు పైప్లైన్ లీకేజీలు..!

-ఉరవకొండలో తాగునీటి సరఫరాకు అంతరాయంగా మారిన సమస్యలు

ఉరవకొండ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త


ఉరవకొండలోని కణేకల్లు క్రాస్వద్ద సీపీడబ్ల్యూ స్కీమ్ పైప్లైన్ లీకేజీకు మరమ్మతులు చేస్తున్న కార్మికులు


రాకెట్ల గ్రామంవద్ద పీఏబీఆర్ స్కీమ్ పైప్లైన్ లీకేజీ మరమ్మతులు జరుగుతున్న దృశ్యం

ఈనెల 21, 22 తేదీల్లో త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరాలో ఏర్పడిన అంతరాయం, పలుచోట్ల నింబగల్లు సీపీడబ్ల్యూ స్కీమ్, పీఏబీఆర్ శ్రీరామిరెడ్డి స్కీమ్ పైప్లైన్ల లీకేజీలు ఏర్పడిన కారణంగా ఉరవకొండలో తాగునీటి సరఫ రాకు అంతరాయం ఏర్పడుతు తోంది. వేసవికాలంలో ఉరవకొండ లో తాగునీటి సరఫరాలో సమస్య లు సర్వసాధారణమే అయినప్పటికీ ఈ ఏడాది దాదాపు రెండు మూడు నెలలుగా నాలుగైదు రోజులకు ఒకసారి లేదా వారానికి ఒకసారి కుళాయిలకు నీటి సరఫరా జరుగు తూ వస్తోంది. అయితే వివిధ విద్యుత్ లైన్లు, టవర్ల నిర్మాణాలు జరుగుతుండటంతో రెండు రోజులపాటు త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడగా అటు నింబగల్లు, ఇటు పీఏబీఆర్ నుండి నీటి పంపింగ్కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ క్రమంలో పట్టణ శివారు కణేకల్లు క్రాస్ వద్ద నింబగల్లు సీపీడబ్ల్యూ స్కీమ్కు చెందిన ప్రధాన పైప్లైన్ పగిలిపోయి నీరు లీకేజీ ఏర్పడగా రాకెట్ల గ్రామంవద్ద పీఏబీఆర్ పైప్లైన్ సైతం లీకేజీ ఏర్పడటంతో కార్మికులు వాటి మరమ్మతుల్లో నిమగ్నమయ్యారు. దీంతో ఇరు స్కీముల నుండి నీటి పంపింగ్కు అంతరాయం ఏర్పడటంతో నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

**ఆర్డబ్ల్యూఎస్ డీఈఈ వివరణ :** ఈ విషయమై ఉరవకొండ ఆర్డబ్ల్యూఎస్ డీఈఈ అంజుమన్ సఫ్రీన్ను 'ప్రభాతవార్త' వివరణ కోరగా త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరాలో అంతరాయానికి తోడు పైప్లైన్ల లీకేజీల కారణంగా నీటి పంపింగ్ నిలిచిపోయి నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందన్నారు. సిబ్బంది పైప్లైన్ల లీకేజీలు అరికట్టడానికి మరమ్మతుల్లో నిమగ్నమయ్యాయని పూర్తి కాగానే ఇదివరకటి తరహాలో నీటిని సరఫరా చేస్తామన్నారు.

## ప్రవేట్ పాఠశాలల్లో విద్య హక్కు చట్టాన్ని వినియోగించుకోండి- ఎంఈఓ కృష్ణమోహన్

తాడిమర్రి ఏప్రిల్ 22 (ప్రభాతవార్త)

విద్యాహక్కు చట్టం 2009 సెక్షన్ 12 సి ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటవ తరగతికి ఉచితముగా 25సీట్లు ప్రతి ప్రైవేట్ పాఠశాలలో కల్పించడం జరుగుతుంది అని ఎంఈఓ కృష్ణమోహన్ తెలియజేశారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు అందరూ కూడా ఉచిత ఒకటవ తరగతి ప్రవేశం కొరకు ఆన్లైన్లో అప్లై చేసుకోవచ్చని ఆన్లైన్ అప్లికేషన్స్ ఈనెల 28 4 2025 నుండి 155 2025 వరకు వెబ్ సైట్ cse.ap.gov.in అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## పోలీసులకు సహకారం అందిస్తే మరింత శాంతిభద్రతలు

రామగిరి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త


మాట్లాడుతున్న ఏఎస్ఐ సుధాకర్ యాదవ్

మీ గ్రామాలలో ఏవైనా గ్రామ దేవతల పూజలు, గ్రామోత్సవాలు, దేవాలయ ప్రారంభోత్సవాలు, అలాగే వాటి సందర్భంగా నిర్వహించబోయే చెక్కభజనలు, డ్రామాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించ దలచినపుడు, ఆ వివరాలను ముందుగానే రామగిరి పోలీస్ స్టేషన్కి తెలియజేయవలసిందిగా ఏఎస్ఐ సుధాకర్ యాదవ్ తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో అవగాహన కల్పించారు. పోలీసు అధికారులకు ముందస్తు సమాచారం లేకుండా జరిగే కార్యక్రమాల వల్ల ఎటువంటి అవాంఛనీయ ఘటనలు, అల్లర్లు జరిగినట్లయితే, గ్రామ పెద్దలు, కార్యక్రమ నిర్వాహకులే బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. ముందుగానే సమాచారం అందిస్తే, పోలీసులు వాటిని సమీక్షించి, గ్రామంలో శాంతిభద్రతలు కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాలలో సక్రమంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు మీ సహకారం అత్యంత అవసరం అని తెలియజేశారు.

## గుత్తికోటలో ప్రపంచ పర్యాటక దినోత్సవం నిర్వహించాలి



ఎంపిని కలిసిన దృశ్యం

గుత్తి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

చారిత్రాత్మకంగా ప్రసిద్ధిగాంచిన గుత్తి కోటలో ఈ ఏడాది ప్రపంచ పర్యాటక దినోత్సవాలను నిర్వహించాలని అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణకు గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్చౌదరి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన సంఘం సభ్యులు, పురావస్తుశాఖ అధికారులుతో కలిసి ఎంపికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుత్తి కోట నమూనాతో తపాల బిళ్ళలు విడుదల చేయాలని, నూతన తపాల కార్యాలయం నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పురావస్తుశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రజిత, పోస్టుమాస్టర్ రాఘవేంద్ర, న్యాయవాది పద్మావతిరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, బాబాసాహెబ్, దస్తగిరి, వీరేష్, కోట సిబ్బంది ఆంజనేయులు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

గుంతకల్లు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త


విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న దృశ్యం

పట్టణంలోని మోదినాబాదులో వున్న డిపిఇపి మున్సిపల్ ప్రైమరీ పాఠశాల 26వ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు పెన్నులు, నోటుపుస్తకాలు, టేబుల్ బుక్స్, కాఫీ రైటింగ్ బుక్స్ అందచేశారు. అంతకుముందు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఖలీల్, ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్ ఈరమ్మ, ఎస్ఎంసి సభ్యులు పాల్గొన్నారు.

## బసవ జయంతిను జిల్లా వ్యాప్తంగా అధికారికంగా ఘనంగా నిర్వహించండి

-జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్కుమార్ను కోరిన గవిమఠం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి

ఉరవకొండ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త


జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్కుమార్తో మాట్లాడుతున్న గవిమఠ సంస్థానం ఉత్తరాధికారి జగద్గురు డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి

బసవ జయంతిను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండువగా గుర్తించినందున జిల్లా వ్యాప్తంగా జయంతి వేడుకలు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారికంగా ఘనంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్కుమార్ను ఉరవకొండ గవిమఠ సంస్థానం ఉత్తరాధికారి జగద్గురు డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి కోరారు. సోమవారం సాయంత్రం ఆయన జిల్లా కేంద్రం అనంతపురంలోని కలెక్టరేట్లో కలెక్టర్ను మర్యాదపూర్వకంగా కలుసుకొని ఈ మేరకు విన్నవించారు. రాష్ట్ర ప్రభుత్వం బసవ జయంతిను రాష్ట్ర పండువగా గుర్తించడం ఆనందదాయకమని ఇందుకుగాను ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. జయంతి వేడుకలు జిల్లా అంతటా అధికారికంగా నిర్వహించి బసవేశ్వరుడు సమాజానికి చేసిన మేలును, ఆయన బోధనలను అందరికీ తెలియజేయాల్సిన అవసరం ఉందని కోరారు. దీంతో స్పందించిన కలెక్టర్ బసవ జయంతిను అధికారికంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారని ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి విలేఖరులకు తెలిపారు.

## స్పెషల్ సమ్మర్ క్యాంప్ ట్రైనింగ్లో గోరంట్ల గోన్షిరో కరాటే అకాడమీ

గోరంట్ల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



స్పెషల్ క్యాంపులో పాల్గొన్న విద్యార్థులు

పట్టణంలోని ఎస్పివిఎం డిగ్రీ కళాశాలలో ఈ నెల 25వతేదీ నుండి గోన్షికో కరాటే అకాడమీ మాస్టర్స్ ద్వరా స్పెషల్ సమ్మర్ క్యాంపు తరగతులు ప్రారంభం కానున్నట్లు కరాటే మాస్టర్ రాజేష్కుమార్ తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోరంట్ల మండలంలో వేల మందికి సెల్ఫ్ డిఫెన్స్లో శిక్షణ ఇస్తూ ఎంతో మందిని జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో పాలుపంచుకునేందుకు తర్ఫీదునిచ్చి ఎంతో మంది మెడల్స్, ప్రభుత్వ సర్టిఫికెట్లు అందుకునేలా శిక్షణ ఇచ్చి వారి ఉన్నతికి తమ సంస్థ తోడ్పడిందన్నారు. ప్రతి రోజూ ఉదయం స్థానిక ఎస్పివిఎం డిగ్రీ కళాశాల మైదానంలో కళాశాల యాజమాన్య సహకారంతో ఈ స్పెషల్ సమ్మర్ క్యాంపు తరగతులు ప్రారంభమవుతాయన్నారు. కావున ఈ వేసవి సెలవుల్లో నెల రోజుల పాటు జరిగే శిబిరాన్ని ఆసక్తిగల 15 సంవత్సరాలలోపు విద్యార్థినీ విద్యార్థులకు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాల కోసం 9966687426, 9441379111కు సంప్రదించాలని ఆయన తెలియచేశారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

గుత్తి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

చిన్నారులకు బలవర్ధకమైన పౌష్టికాహారంతోనే వారికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగేశ్వరి పేర్కొన్నారు. పోషన్ పక్వాడ కార్యక్రమం ముగింపు సందర్భంగా మంగళవారం స్థానిక జంగాల కాలనీలోని అంగన్వాడి కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లులు టివిలు, సెల్ఫోన్లకు దూరంగా వుంటూ చిన్నారులను కూడా వాటికి దూరం చేయాలని సూచించారు. గర్భవతులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడివర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## గేట్స్ కళాశాలలో రక్తదాన శిబిరం

గుత్తి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త


రక్తదానం చేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణ సమీపంలోని గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మానవతా బ్లడ్ డోనర్స్ సంస్థ మరియు ఆర్డీటి బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో కళాశాల యాజమాన్యం ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు, ముందుగా కళాశాల డైరెక్టర్ వికె శ్రీవాణి స్వయంగా రక్తదానం చేసి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. అనంతరం శిబిరంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు దాదాపు వంద మంది దాకా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వికె పద్మావతి, మానవతా బ్లడ్ డోనర్స్ సంస్థ ప్రతినిధి అమరనాథ్రెడ్డి, ఆర్డీటి సంస్థ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, ఏఓ ఇంతియాజ్బాషా, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని యువతి ఆత్మహత్య

గుంతకల్లు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త


మృతి చెందిన సంగీత స్వరాజ్

పట్టణంలోని ఎస్కెపి డిగ్రీ కళాశాల వెనుక వున్న మంజునాథ్నగర్లో నివాసం వుంటున్న సంగీతస్వరాజ్ (25) అనే యువతి మంగళవారం ఉదయం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా వున్నాయి. దాసరి గోపాల్ కర్నూలు జిల్లా చిప్పగిరిలో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. ఇతనికి ముగ్గురు కూతుళ్లు, ఒక కుమారుడు వున్నారు. ఆఖరి అమ్మాయి సంగీత స్వరాజ్ ఎంటెక్ పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నాలు చేస్తోంది. బెంగుళూరులో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తానంటూ గత కొన్ని రోజులుగా తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తోంది. అయితే ప్రైవేట్ ఉద్యోగం కాకుండా, ఇక్కడే వుంటూ ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రయత్నం చేయాలని తల్లిదండ్రులు ఆమెకు నచ్చచెప్పుతూ వచ్చారు. ఎంతకీ తన మాట వినకపోవడంతో మనోవేదనకు గురైన సంగీత మంగళవారం ఉదయం బాత్రూంలో వైరుతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## విందుకు హాజరైన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**



విందుకు హాజరైన ఎమ్మెల్యే జె.సి.

తాడిపత్రి పట్టణ సమీపంలోని ఎఎస్‌ఆర్ కళ్యాణమండపం, పెద్దపప్పూరు మండలం జూటూరులో మంగళవారం జరిగిన విందుకు ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ విందులో ఆయనతో పాటు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అకాల వర్షాలకు నష్టపోయిన

## ఉద్యాన రైతులను ఆదుకోవాలి

**-జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు వి.వెంకటరాముడుయాదవ్**



దెబ్బతిన్న పండ్లను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

**పెద్దవడుగూరు. ఏప్రిల్ 22 ప్రభాతవార్త**

అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు వి.వెంకటరాముడుయాదవ్ పేర్కొన్నారు. పెద్దవడుగూరు మండలం ఈరేపల్లి గ్రామంలో అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న రైతు విరూపాక్షిరెడ్డి బొప్పాయి పంటను సిపిఐ, రైతుసంఘం అధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు వి.వెంకటరాముడుయాదవ్ మాట్లాడుతూ ఈరేపల్లి రైతు విరుపాక్షిరెడ్డి దాదాపు 4 ఎకరాల్లో బొప్పాయి పంటను ఏకరాకు లక్ష రూపాయలు పెట్టుబడితో పాటు బోరులో నీరు రాకపోవడంతో అప్పుచేసి బోరువేసి బొప్పాయి పంటను కాపాడుకుంటూ రాగా పండ్లు కోతదశలో వుండగా అకాల గాలివానతో పంట మొత్తం నాశనమైందన్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆదుకోవాలన్నారు. అకాల వర్షాల వల్ల సాగులో వున్న బొప్పాయి, అరటి, మామిడి, తదితర పండ్లతోటలు దెబ్బతిన్నాయన్నారు. ఉద్యానశాఖ, వ్యవసాయశాఖ, రెవెన్యూశాఖ అధికారులు జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన పొలాలను పరిశీలించి నివేదికలు తయారుచేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. నష్టపోయిన వాణిజ్య పంటలకు ఎకరాకు 50 వేల రూపాయలు, పండ్లతోటలకు ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని సిపిఐ, రైతు సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వడుగూరు సిపిఐ మండల సహాయకార్యదర్శి పోలా రంగస్వామి, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## కూలీల హాజరు శాతం పెంచండి - ఏపిడి



ఉపాధి సిబ్బందితో మాట్లాడుతున్న ఏపిడి పుల్లారెడ్డి

**యల్లనూరు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**

ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీల హాజరు శాతం పెంచాలని ఏపిడి పుల్లారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపిడి మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో ఉపాధి పనులు నిర్వహించాలని, చేసిన పనుల్లో చేయకుండా కొత్త చోట పనులు చేపట్టాలని, మస్టర్‌లో బినామి పేర్లు వుండరాదని, ఎవరైతే పనులకు వస్తారో వారి పేర్లు మాత్రమే మస్టర్‌లో వుండాలన్నారు. ప్రతి ఒక్కరూ రిజిస్టర్ మెయింటెన్ చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ వాసుదేవరెడ్డి, ఇసి సత్యబాబు, టిఎలు జయరాం, ప్రసాద్, హరికుమార్‌రెడ్డి. కుళ్లాయస్వామి, పురుషోత్తంనాయుడు, చంద్రశేఖర్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**పుట్లూరు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**

గర్భవతులు, బాలింతలు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శాంతమ్మ, సర్పంచు సంగటి సాయిభారతిలు పేర్కొన్నారు. మండలంలోని ఎస్.తిమ్మాపురం గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో మంగళవారం పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ శాంతమ్మ మాట్లాడుతూ వెయ్యి రోజుల పోషణ ప్రణాళిక గురించి గర్భవతులు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు, గర్భవతులు, బాలింతులు, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలకు దూరంగా ఉండాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**పుట్లూరు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**

బాల్య వివాహాలకు దూరంగా వుండాలని డాక్టర్ శ్రీవాణి విద్యార్థినిలకు తెలియచేశారు. మంగళవారం మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాలలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, టీనేజి ప్రెగ్నెన్సీలపై పాఠశాల విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. మగవారు 21 సంవత్సరాలు ఆడవారు 19 సంవత్సరాలు పూర్తి కాకుండా పెళ్ళిళ్ళు చేసుకోరాదని తెలిపారు. ఆరోగ్య విద్యా బోధకుడు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బాలికలు 19 సంవత్సరాలు పూర్తి కాకుండా గర్భం దాల్చడం తల్లికి మరియు పుట్టబోయే శిశువుకు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మోడల్‌స్కూల్, కెజిబివి ప్రిన్సిపాల్ జి.ఓబుల్‌రెడ్డి, పిహెచ్‌ఎన్ లలితమ్మ, నాగమ్మ, హెల్త్ అసిస్టెంట్ బాష, కిరణ్‌కుమార్, స్థానిక ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సురక్షిత ప్రయాణం ముఖ్యం - సిఐ



బొలెరోలో ప్రయాణిస్తున్న వారిని కిందకు దింపుతున్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**

సురక్షిత ప్రయాణం ముఖ్యమని రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి పేర్కొన్నారు. బొలెరో లగేజ్ వాహనంలో కొలతల కొండ (కడప జిల్లా) నుండి పత్తికొండ (కర్నూల్ జిల్లా)కు దాదాపు 20 మంది ప్రయాణీకులతో వెళుతున్న వాహనాన్ని మంగళవారం సాయంత్రం రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి తాడిపత్రి మండలం వంగనూరు క్రాస్ వద్ద ఆపి అందులో ప్రయాణిస్తున్న వారిని కిందకు దింపి అటుగా వెళుతున్న ఆర్టీసి బస్సులో వారిని గమ్య స్థానానికి పంపారు.

## పంచాయతీ కార్యదర్శి వెంకట్‌నాయుడుకు ఘనసన్మానం

**పుట్లూరు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**



పంచాయతీ కార్యదర్శి వెంకట్‌నాయుడును సన్మానిస్తున్న దృశ్యం

పుట్లూరు గ్రంథాలయానికి దాదాపు 50 వేల రూపాయలు విలువచేసే పుస్తకాలను అందచేసిన బాలాపురం పంచాయతీ కార్యదర్శి పి.వెంకట్ నాయుడును మంగళవారం గ్రంథాలయ పాఠకులు, నిరుద్యోగులు రవి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పుట్లూరు మండల ఎంఇఒ ప్రేమ్‌కుమార్, భూమిరెడ్డి ట్రస్ట్ సభ్యులు పెద్దనాగిరెడ్డిలు హాజరై మాట్లాడుతూ కార్యదర్శి వెంకట్‌నాయుడు విధులు నిర్వహించడంలో ఉన్నతాధికారులు చెప్పిన పనుల్లో ప్రభుత్వం చేపడుతున్నటువంటి సర్వేలను తమ తోటి ఉద్యోగస్తులతో పోటీపడి తనకు అప్పచెప్పిన బాధ్యతలను నిర్వహించడం జరుగుతోందన్నారు. వాటితో పాటు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. పేద విద్యార్థులు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి ఎంతో ఉపయోగపడే పుస్తకాలను అందచేయడం హర్షనీయమన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి వెంకట్‌నాయుడు మాట్లాడుతూ పేద విద్యార్థుల చదువు కొరకు తన వంతు సాయం చేస్తానని, తనను సన్మానించడం పట్ల ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జయరాములు, మడ్డిపల్లి జగదీష్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన వర్షిణి

**తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**



తెలంగాణ ఇంటర్ ఫలితాల్లో తాడిపత్రి మండలం తలారిచెరువు గ్రామానికి చెందిన వర్షిణి సత్తా చాటింది. గ్రామానికి చెందిన హరినాథ్‌రెడ్డి, అనుష దంపతుల కుమార్తె వర్షిణి హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ కళాశాలలో ఎంపిసి గ్రూపులో 992/1000 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచింది. ప్రతిభ చూపిన విద్యార్థిని వర్షిణిని పలువురు అభినందిస్తున్నారు.

## సీతారాముల విగ్రహాలకు విరాళం



ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న నారా భయపనాయుడు

**నల్లచెరువు ఏప్రిల్ 21. ప్రభాతవార్త**

నల్లచెరువు మండలంలోని పురాతనమైన రామాలయం పునర్వహ నిర్మాణం జరుగుతున్న సందర్భంగా నారే భయ నాయుడు కుమారుడు నారా భాను ప్రసాద్ నాయుడు అఖిలేశ్వరి కుటుంబ సభ్యులు సీతారాముల విగ్రహాలకు మంగళవారం. ఆలయ కమిటీ సభ్యులకు లక్ష రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ. సీతారాముల గుడి నిర్మాణం కొరకు దాతలు ముందుకొచ్చి వారి తగిన విరాళాలు అందజేయాలని ఆ ధునాతన రూపురేఖలతో తమిళనాడు వారిచే. శిల్ప కలలు చెక్కించబడుతు న్నాయని గుడి నిర్మాణం పనులు కు దాతలు ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పడచూరి నగేష్ కుమార్ నరసింహారెడ్డి, పో రెడ్డి వెంకటరెడ్డి, దశరథ రామయ్యానాయుడు, వేమయ్య, కేసి వెంకటనారాయణ. ఓబులప్ప, లక్ష్మీనారాయణ, శ్రీరాములు, మురళి రాముడు. తదితరులు పాల్గొన్నారు.

## రామాలయ పునర్నిర్మాణంలో భాగస్వాములు కండి



విరాళాలు సేకరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

**ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని శ్రీ కోటగడ్డ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆలయ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. గ్రామపెద్దలు, కమిటీ సభ్యులు పిట్టా ప్రభాకర్‌రెడ్డి, బొడ్డు నాగరాజు, బొడ్డు శివశంకర్, నాగేశ్వరయ్య, మిట్టపల్లి నరసింహరెడ్డి, యంగల్‌శెట్టి మునెప్ప తదితరులు గ్రామంలో తిరుగుతూ విరాళాలు సేకరిసున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం సాయంత్రం ఇంటింటా తిరిగి పలువురు దాతల నుంచి విరాళాలు సేకరించారు. ఆలయ పునర్మిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిన్ని నరసింహుబాబు, పిఈటి గోపినాథ్, హెడ్‌కానిస్టేబుల్ గౌడ్, నరేష్‌బాబు, వేణుగోపాల్, లక్ష్మీపతి, ఆరవింద్ తదిరలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నేడు ప్రజా గ్రీవెన్స్

**ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ఆధ్వర్యంలో నేడు(బుధవారం) ఐటిఐ కళాశాల ఆవరణంలో ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే పిఆర్వో సంతోష్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలియచేశారు. ఓడిసి, నల్లమాడ, అమడగూరు మండలాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలకు తెలియచేసి పరిష్కరించుకోవాలన్నారు. కనుక పైన పేర్కొన్న మండలాల అధికారులు, కూటమి నాయకులు అందరూ తప్పక హాజరు కావాలన్నారు.

## విద్యార్థులకు పఠన సామాగ్రి పంపిణీ

**నంబులపూలకుంట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**



పఠన సామాగ్రిని పంపిణీ చేస్తున్న దృశ్యం

భవిత పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు రామానుజులు యాదవ్ పఠన సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్ పి కుంట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిరీష మాట్లాడుతూ.. ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం పఠన సామాగ్రిని పంపిణీ చేయడం ఆనందించదగ్గ విషయమని తెలిపారు. ఆత్మ స్థైర్యంతో ముందుకు పోతే మీరు ఎందులోనూ తక్కువ కాదని, పట్టుదలతో చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను నిర్వహించాలని ఆకాంక్షించారు. దాత రామాంజులు యాదవ్ మాట్లాడుతూ..ప్రత్యేక అవసరాలు గల పిల్లలు పట్టుదలతో చదివితే అంగవైకల్యం అడ్డురాదని, ఆత్మస్థైర్యమే ఆయుధంగా భవిష్యత్తు బంగారు బాటలు వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి, శివయ్య, గోవర్ధన్ రెడ్డి, రమణా నాయక్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇంటర్ ఫలితాల్లో మెరిసిన సాకే కేతనసింహ

**నంబులపూలకుంట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**



సాకే కేతనసింహ

తెలంగాణ ఇంటర్ ఫలితాలలో మండలానికి చెందిన సాకే కేతన సింహ 981 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. స్థానిక ఎమ్మార్వో ఆఫీస్‌లో వీఆర్‌ఏ రూప సురేష్ దంపతులకు కుమార్తె మండల టాపర్‌గా నిలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండల టాపర్‌గా మార్కులు రావడం చాలా సంతోషంగా ఉంది. మా తల్లి మాట ప్రకారం ఉన్నత చదువులు చదవాలన్నదే తన ధ్యేయమని తెలిపారు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## 26న దావణగెరెలో రాజ్యాంగం రక్షకుల సమావేశం



పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న ఎద్దేళు కర్ణాటక సంఘటనే నాయకులు

**బళ్లారి, ఏప్రిల్22, ప్రభాతవార్త**

ఈనెల 26వ తేదీన దావణగెరెలో రాజ్యాంగం రక్షకుల సమావేశం జరగనున్నట్లు ఎద్దేళు కర్ణాటక సంఘటనే, రాజ్యాంగం సంరక్షకుల సమావేశం స్వాగతసమితి నాయకులు తెలిపారు. సంఘటనే నాయకులు కె.ఈ.చిదానంద, ఎన్.డి.వెంకమ్మ తదితరులు స్థానిక పత్రికాభవన్‌లో మంగళవారంనాడు మాట్లాడిన వారు రాజ్యాంగం సంరక్షణ దళం ఏర్పాటు చేసే మహాయజ్ఞానికి రాజ్యాంగం సంరక్షకుల సమావేశం స్వాగత సమితి రచన జరిగింది. దేశాన్ని కాపాడేందుకు రాజ్యాంగ సంరక్షకుల సమావేశం అత్యావశ్యకమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల వక్ఫ్‌బోర్డు బిల్లును సవరించి ముస్లీం సోదరుల్ని ఆందోళనకు గురి చేసిందని, రాజ్యాంగంలోని విధి విధానాలను కేంద్ర ప్రభుత్వం ఉల్లంఘన చేస్తున్న దృష్ట్యా దావణగెరెలో రాజ్యాంగం సంరక్షకుల బృహత్ సమావేశాన్ని జరుపుతున్నట్లు, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి సుమారు 10 వేల మంది దాకా కార్యకర్తలు ఇందులో పాల్గొంటారని, అధిక సంఖ్యలో యువతీ, యువకులు హాజరవుతారు. బళ్లారి జిల్లా నుంచి అన్ని సముదాయాలు, వివిధ సంఘ సంస్థలకు చెందిన వందలాది మంది కార్యకర్తలు పాల్గొంటారన్నారు. ప్రముఖ చలనచిత్ర నటుడు ప్రకాష్‌రాజ్, మహిళ పోరాట యోధురాలు మేధాపాట్కర్, ఆర్థిక నిపుణుడు పరకాల ప్రభాకర్, ముస్లీం సముదాయానికి చెందిన జాతీయ నాయకులు కాసీం రసూల్ ఇలియాస్, గుజరాత్ ఎమ్మెల్యే జిగ్నేష్‌మేవాని, సంయుక్త కిసాన్‌మోర్చా డా.సునీలం తదితర ప్రముఖులు ఇందులో పాల్గొని ప్రసంగిస్తారని చెప్పారు. ఈ సందర్భంలో ఎం.కె.నాయుడు, దివాకర్, కుమార్, రామకృష్ణ, కృష్ణప్ప, అహ్మద్‌హుసేన్, సయ్యద్‌నాసీర్‌ఆలీ, కె.మోహన్, సంగనకల్ కృష్ణప్ప, స్వాగత సమితి పదాధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## బసవ జయంతిని అత్యంత ఘనంగా ఆచరిద్దాం



బసవ జయంతి ఆచరణ పురస్కరించి ముందస్తు సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి

**బళ్లారి, ఏప్రిల్22, ప్రభాతవార్త**

ఈనెల 30వ తేదీన జరిగే బసవ జయంతిని అత్యంత ఘనంగా, వైభవోపేతంగా ఆచరించి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని స్థానిక ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి తెలిపారు. నగరంలోని బాలా హోటల్‌లో ఏర్పాటు చేసిన వీరశైవ లింగాయత సమాజం నాయకుల సభలో పాల్గొని మాట్లాడారు. బసవజయంతి ఆచరణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను తానే స్వయంగా చేస్తానని, సమాజం నాయకుల సహకారంతో బసవ జయంతిని అర్థవంతంగా ఆచరిద్దామని చెప్పారు. గతంలో ఎన్నడూ జరగని రీతిలో చారిత్రక జయంతి ఆచరణ ఈసారి జరగాలని వీరశైవ లింగాయత సమాజం ప్రజల సమైక్యత ప్రదర్శన జరిగే రీతిలో జయంతిని అందరూ ఆచరించాలని చెప్పారు. బసవన్నను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సాంస్కృతిక రాయబారిగా ప్రకటించింది, ఇందులో సీఎం సిద్ధరామయ్య, డీసీఎం డి.కె.శివకుమార్‌ల పాత్ర మహత్తరమైనదని చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమంతో పాటు సమాజం ఆధ్వర్యంలోనూ బసవ జయంతి వైభవంగా జరగాలని చెప్పారు. రూ.1.50 కోట్ల వ్యయంతో అశ్వారూఢుడైన బసవన్న విగ్రహం స్థాపన చేయడం జరుగుతుంది. ప్రస్తుతం కేఈబీ సర్కిల్‌లో ఈ విగ్రహం స్థాపన జరుగుతుంది. ఇందుకోసం తగిన స్థలాన్ని గడిగి కుటుంబ సభ్యులు స్థలాన్ని ఉచితంగా ఇచ్చినందుకు అభినందనలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంలో కమ్మరచేడు సంస్థానం కళ్యాణస్వామి, హారగినడోని మఠంస్వామి సభకు సాన్నిధ్యం వహించారు. వీరశైవ సమాజం నాయకులు అల్లం ప్రశాంత్, డి.శివానంద్, చోరనూరు కొట్రప్ప, కోరి విరూపాక్షప్ప, చంద్రశేఖర్, నరేంద్రబాబు, వీరేష్‌గౌడ, సిరిగేరి పన్నారాజ్, టీహెచ్‌ఎం గురు బసవరాజ్, జానేకుంట సన్న బసవరాజ్, తిమ్మన్నగౌడ, చానాల్ శేఖర్, డా.మహిపాల్, సంగనకల్ బసవరాజ్, కె.ఎం.అభిలాష్, అసుండి నాగరాజ్, మీనళ్లి చంద్రశేఖర్, జె.ఎం.బసవరాజస్వామి, జాతీయ బసవదళం సభ్యులు, సమాజం ప్రముఖులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం స్వాధీనం

**ధర్మవరం,ఏప్రిల్22(ప్రభాతవార్త)**

ధర్మవరం పట్టణంలోని పార్థసారథినగర్లో అక్రమంగా నిల్వఉంచిన 13 క్వింటాళ్ల ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని లోకేశ్ అనే వ్యక్తిని అరెస్టు చేసినట్టు వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు. లోకేశ్ ధర్మవరం, ఇతర ప్రాంతాల నుండి రేషన్ బియ్యంను సేకరించి అధికధరలకు విక్రయించాలనే ఉద్దేశ్యంతోనిల్వ చేసిన 13 క్వింటాళ్ల రేషన్ బియాన్ని అనంతపురం కు చెందిన విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, సిబ్బంది దాడులు చేసి లోకేష్ ను అరెస్టు చేసి అతని వద్ద ఉన్న 13 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. లోకేష్ పై కేసునమోదు చేసినట్టు సీఐ తెలిపారు.

## 200 లీటర్ల బెల్లం ఊట స్వాధీనం

**- నలుగురు అరెస్టు**

**కదిరి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**



బెల్లం ఊటను స్వాధీనం చేసుకున్న పాత్రలు

ఉమ్మడి అనంతపురం జిల్లా డిప్యూటీ కమిషనర్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ నాగమద్దయ్య, జిల్లా ప్రొహిబిషన్ అధికారి గోవిందునాయక్ ఆదేశాల మేరకు నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా జరిపిన దాడుల్లో 200 లీటర్ల బెల్లపు ఊటను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ ఎస్ఐ శ్రీధర్ తెలిపారు. మంగళవారం ఎక్సైజ్‌ఎస్ఐ విలేకర్లకు తెలిపిన వివరాల మేరకు కదిరి రూరల్ మండలంలోని కట్లతాండ గ్రామంలో నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి నుంచి 200 లీటర్ల బెల్లం ఊటను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. నాటుసారా తయారీకి బెల్లం సరఫరా చేసే పట్టణానికి చెందిన బెల్లం వ్యాపారస్తులపై కేసు నమోదు చేశామన్నారు. ఎస్ఐ శ్రీధర్‌తోపాటు, ఎస్ఐ దత్తాత్రేయ, సిబ్బంది ప్రకాష్, రమణనాయక్, రామలింగ, బాషా, పహరున్నీసా, గంగులమ్మలు పాల్గొన్నారు.

## ఘనంగా లెనిన్ 155వ జయంతి వేడుకలు



లెనిన్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సిపిఎం నాయకులు

**కదిరి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**

ప్రథమ సోషలిస్టు, రాజ్య నిర్మాత రష్య విప్లవనాయుడు వి.ఐ.లెనిన్ 155వ జయంతిని సిపిఎం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా లెనిన్ చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.రాంభూపాల్ నివాలులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలోనే మొట్టమొదటిగా కష్ట జీవుల రాజ్యాన్ని తీసుకొచ్చిన గొప్ప మహనీయుడు లెనిన్ అన్నారు. ఆయన చూపిన బాటలో మనంనడవడమే ఆయనకు నిజమైన నివాళి అన్నారు. నేడు దేశంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలు ప్రజా సమస్యలను పక్కకు పెట్టి, ప్రజల మధ్య మతాల పేరుతో విద్వేశాలు రెచ్చగొట్టేప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయి నిరుద్యోగం తీవ్రంగా పెరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా నిరుపేదలందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24 నుంచి 26 వరకు దీక్షలు చేపట్టి మే 5న ఛలో కలెక్టరేట్ చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, జిఎల్ నరసింహులు, నాయకులు జగన్‌మోహన్, రామ్మోహన్, ముస్తక్, రఫి, సుధాకర్‌రెడ్డి, గంగాధర్, ఆంజినేయులు, తాజుద్దీన్, రఫిలు పాల్గొన్నారు.

## ప్రతి రైతు ప్లాస్టిక్ వాడడాన్ని తగ్గించాలి



రైతుల సమావేశంలో మాట్లాడుతున్న ఏడిఏ రవి

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**

అనంత డివిజన్ లో గల ప్రతి రైతు ప్లాస్టిక్ వాడదాన్ని తగ్గించి, రసాయన పురుగుల మందులను వాడాలని ఏ డి ఏ రవి, ఏవో శశికళ రైతులకు తెలియజేశారు. మంగళవారం ప్రపంచ భూమి దినోత్సవం సందర్భంగా అనంతపురం సహాయవ్యవసాయసంచాలకులు ఎమ్. రవి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన నిమిత్తం మనభూమినిపునరుద్ధరించుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన మరియు పర్యావరణాన్ని పరిరక్షించడానికి చర్యలు ప్రేరేపించడానికి కార్యక్రమం నిర్వహించారు.పై కార్యక్రమంలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడం ఎలా అలాగే స్థిరమైన మరియు పర్యావరణ అనుకూల ప్రయత్నాలను రైతులు చేపట్టాల న్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పర్యావరణని వాతావరణమార్పు, అటవీ నిర్మూలన, కాలుష్యం మరియు జీవ వైవిధ్య నష్టం మన భూగ్రహాన్ని బెదిరిస్తు న్నాయి. ప్రకృతిని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని భూమి దినోత్సవం మనకు గుర్తు చేస్తుంది. మనం భూమాతను కాపాడుకోకపోతే లక్షల సంఖ్యలో వివిధ జాతులు అంతరించిపోయే ప్రమాదం ఉంది.ప్రతి సంవత్సరం 8 మిలి యన్ టన్నుల ప్లాస్టిక్ మహాసముద్రంలో కలుస్తుంది.ప్రతి సంవత్సరం పట్టణీ కరణ కారణంగా మరియు కర్మకారాలు నెలకొల్పే నెపంతో పెద్ద పెద్ద మైదానల పరిమాణంలో అడవులు అదృశ్య అవుతున్నాయి. కావున రైతులు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి రసాయన పురుగు మందుల వాడకం తగ్గించి మరిన్ని చెట్లను నాటాలన్నారు. నీటిని ఆదా చేయండి హరిత సాంకేతికలకు మద్దతు ఇవ్వండి ప్రతిరోజు భూమి దినోత్సవం లాగే మన చుట్టూ ఉండే పరిసరాలను పొలాలను శుభ్రంగా ఉంచు కుందాం మరియు అవగాహన కల్పిద్దామన్నారు. బాధ్యతాయుత మైన పౌరులుగా ఉండాలన్నారు. ఈ భూగ్రహాన్ని మన కోసం మరియు భవిష్యత్తు తరాల కోసం రక్షించుకుందామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గార్లదిన్నె ఏవో సోమశేఖర్, అనంతపురం రూరల్ ఏఈఓ మురళీకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో మెరిసిన వడ్డే చైత్ర

**- మొదటి సంవత్సరంలో 440 మార్కులకు 411 మార్కులు**

**- రెండవ సంవత్సరంలో 560 మార్కులకు 546 మార్కులు**

**- మొత్తం వేయి మార్కులకు గాను 957 మార్కులు సాధించిన వడ్డే చైత్ర**

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**

అనంతరం రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ గ్రామానికి చెందిన వైస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి వడ్డే శ్రీనివాసులు, లక్ష్మి ల కుమారై హైదరాబాద్ లోని శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్ బైపీసీ చదువుతున్న వడ్డే చైత్ర మొదటి సంవత్సరంలో 440 మార్కులకు గాను 411 మార్కులు సాధించింది. మంగళవారం వెలువడిన ఫలితాలలో రెండవ సంవత్సరములో 560 మార్కులకు గాను 546 మార్కులు సాధించి ఏ గ్రేడ్ లో నిలిచింది. రెండు సంవత్సరాలకు కలిపి మొత్తం 1000 మార్కులకు 957 మార్కులు సాధించింది.ఇంగ్లీష్ లో 93, సాంస్కృట్ లో 98, బోటనీ లో 88 జువాలజీ లో 88, ఫిజిక్స్ లో 89, కెమిస్ట్రీలో 90, మొత్తం 560మార్కులకు గాను 546 మార్కులు సాధించి ఏ గ్రేడ్ లో ఫలితం సాధించింది. రెండు సంవత్సరాలకు కలిపి మొత్తం వేయి మార్కులకు 957 మార్కులు సాధించడంతో చైత్ర తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## ముద్దాయి పసుపులేటి రమేష్ అరెస్ట్

**- రిమాండుకు తరలింపు**

**ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

పలు కేసుల్లో ముద్దాయి అయిన పుసుపులేటి రమేష్ బాబును అరెస్ట్ చేసినట్లు ఎస్సై మల్లికార్జునరెడ్డి తెలియచేశారు. అమడగూరు మండలానికి చెందిన పుసుపులేటి రమేష్‌బాబుపై జిల్లాలోని పలు స్టేషన్‌లలో అనేక కేసులు ఉన్నాయన్నారు. ప్రధానంగా చీటింగ్, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా వ్యాకులు చేశాడన్నారు. సోమవారం సాయంత్రం కొండకమర్ల పరిసర ప్రాంతాల్లో తిరుగుతున్నట్లు సమచారాం రావడంతో పై అధికారుల ఆదేశాల మేరకు రమేష్‌బాబును అరెస్ట్ చేశామన్నారు. తదుపరి కేసు నమోదు చేసి కదిరి కోర్టులో హాజరు పరచగా కోర్టు 14 రోజుల రిమాండుకు ఆదేశాలు జారీ చేసినట్లు అమడగూరు ఇన్‌చార్జ్ ఎస్సై మలికార్జునరెడ్డి వెల్లడించారు.

